నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023

NIRMAL

పేజీలు : 8
PAGES




ఆదిలాబాద్‌లో ప్రజా ఆశీర్వాద యాత్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న





ఇచ్చోడలలో సీఎం కేసీఆర్ ప్రచార సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అభ్యర్థి అనిల్ జాదవ్, మాజీ ఎంపీ నగేశ్

4లో..

# ప్రజానేత.. ప్రచార యాత్ర..

## నేడు ఆదిలాబాద్ జిల్లాకు గులాబీ బాస్ కేసీఆర్



ఆదిలాబాద్‌లో ముస్తాబైన ప్రజా ఆశీర్వాద సభా వేదిక

**ప్రజా హృదయనేత, ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్** ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(గురువారం) ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న 'ప్రజా ఆశీర్వాద యాత్ర'లో పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్ ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకొని.. డైట్ కళాశాల మైదానంలో నిర్వహించే సభలో పాల్గొంటారు. అనంతరం బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండలంలో నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి సభ కోసం అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్ సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గాల్లోని మండలాల నుంచి జనం తండోపతండలుగా తరలిరానుండగా.. వీధులు, కూడళ్లు కటౌట్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. **- ఆదిలాబాద్, నవంబర్ 15(నమస్తే తెలంగాణ)**

- ఆదిలాబాద్, ఇచ్చోడలలో 'ప్రజా ఆశీర్వాద యాత్ర'లు
- రెండు నియోజకవర్గాల నుంచి భారీగా తరలిరానున్న జనం
- ఏర్పాట్లను పరిశీలించిన అభ్యర్థులు రామన్న, అనిల్ జాదవ్
- కటౌట్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలమయమైన కూడళ్లు, వీధులు



**గులాబీ గూటికి:** నేరడిగొండ: పార్టీలో చేరిన బీజేపీ ఎంపీటీసీ, సర్పంచ్‌లకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎంపీ జీ నగేశ్, బోథ్ అభ్యర్థి జాదవ్ అనిల్



**కారు గుర్తుకు ఓటెయ్యాలె:** నిర్మల్ పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**ఇంటి పార్టీకే జై:** కుభీర్: మహిళలకు గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విఠల్ రెడ్డి

# గడప గడపకూ గులాబీ సేన

..8లో

## నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- పట్టణాలు, పల్లెల్లో పెరుగుతున్న ఆదరణ
- భారీగా చేరికలు

**ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని** నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది. అభ్యర్థులు పల్లెలు, పట్టణాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. గడప గడపకూ వెళ్లి సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు సాధించిన ప్రగతిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే.. మోసపోవడం ఖాయమని, కండ్లముందున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరుతున్నారు. బుధవారం పలుచోట్ల నిర్మల్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి, ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్, ఆదిలాబాద్‌లో అభ్యర్థి జోగు రామన్న, బోథ్‌లో అభ్యర్థి జాదవ్ అనిల్ పాల్గొన్నారు. ఇక ఆయా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జోరుగా ర్యాలీలు తీశారు. ఇక కాంగ్రెస్, బీజేపీల నుంచి చేరికల జోరు కొనసాగుతుండగా, కారు గెలుపు ఖాయమైందన్న ధీమా వ్యక్తమవుతున్నది.



**గెలిపియ్యాలే.. :** ఉట్నూర్ రూరల్: జాన్సన్ నాయక్‌ను సన్మానిస్తూ..



**గులాబీసైన్యం:** ఎదులాపురం: బీఆర్ఎస్‌లో చేరిన వారితో బీఆర్ఎస్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి రామన్న



జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

# యువత చూపు.. బీఆర్ఎస్ వైపు..

- గులాబీ పార్టీలో భారీగా చేరుతున్న యువకులు
- బీజేపీ విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీ
- బీఆర్ఎస్‌తోనే మా భవిష్యత్
- మొదటిసారి ఓటు కేసీఆర్‌కు వేస్తాం
- బీఆర్ఎస్‌లో చేరిన యువకుల మనోగతం

..2లో

# ఎన్నికల బరిలో 134 మంది

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వచ్చిన నామినేషన్లు 211
- తిరస్కరించినవి 42, ఉప సంహరించుకున్నవి 35..

..2లో